**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 123 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజీలు : 08, వెల రూ. 2రూ/ సోమవారం - 02 - డిసెంబర్- 2024


# రైతు భరోసాపై సీఎం రేవంత్ కీలక ప్రకటన

సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు.

కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని

అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు.

కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు.

## "రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.




హైదరాబాద్: రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతు భరోసాను కొనసాగిస్తామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దని చెప్పారు. వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

### తెలంగాణను అప్పుల్లో ముంచారు...

రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు.


# దేశ భద్రతకు భంగం కలిగించేలా అక్కడ స్మగ్లింగ్: మంత్రి నాదెండ్ల

- రూ.12,800 కోట్లతో ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తున్నామని,
- జగన్ సిఎంగా ఉన్నప్పుడు డోర్ డెలివరీ పేరుతో 969 వాహనాలు కొని, రూ.16 వేల కోట్లు వృధా చేశారని మంత్రి ఆరోపించారు
- పవన్ ఇవే అంశాలను ప్రస్తావిస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారన్నారు.




విజయవాడ: కాకినాడ పోర్ట్ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో ఎన్నో అంశాలు వెలుగులోకి వచ్చాయని, దేశ భద్రతకు భంగం కలిగించేలా అక్కడ స్మగ్లింగ్ జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. రూ.12,800 కోట్లతో ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో మంత్రిగా తాను తెనాలి నియోజకవర్గంలో పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లో తనిఖీ చేశామని, ఆ తరువాత తనిఖీల్లో కూడా తూకాల్లో తేడాలు ఉన్నాయని చెప్పారు. 51,427 మెట్రిక్ టన్నుల బియ్యం కాకినాడలో తనిఖీల్లో పట్టుకున్నామన్నారు. 13 కంపెనీలపై కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. దీంతో వారు కోర్టుకు వెళ్లి బియ్యం విడుదలకు ఆదేశాలు తెచ్చారని.. వారి నుంచి 43.50 కిలోల చొప్పున ధర కట్టి బియ్యం వెనక్కి ఇచ్చామని మంత్రి తెలిపారు. కాకినాడలో అసలు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందని.. గత ఐదేళ్లల్లో కాకినాడ పోర్టులోకి ఒక్కరూ కూడా వెళ్లలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

# ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు మావోయిస్టులు మృతి



ములుగు: ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల (%మీుశీఱరం%) మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారిక ప్రకటన చేయలేదు. కాగా, మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35)తోపాటు అతని దళ సభ్యులు మృతిచెందారు. మృతిచెందినవారిలో ఏటూరునాగారం మహదేశ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు. ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్, పెద్ద మొత్తం ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.

2లో

# ఏడాది గడువు ఇచ్చాం.. అయినా ఇలా చేస్తే ఎలా..

కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు.. 66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు.

వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు.

హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు.



హైదరాబాద్: బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ ఇవాళ(ఆదివారం) చార్జ్‌షీట్ విడుదల చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు.. 66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు.

# జగన్‌పై కేఏపాల్ సంచలన వ్యాఖ్యలు

ఏపీకి ప్రత్యేక హోదా కోసం అందరం కలిసి పోరాటం చేద్దాం రావాలని కేఏ పాల్ సూచించారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకుంటామని కేఏ పాల్ స్పష్టం చేశారు.

మాయ మాటలు చెప్పేవారిని నమ్ముతున్నారని కేఏపాల్ విమర్శలు చేశారు.

మోదీ , అమిత్ షా దేశాన్ని అదానీ, అంబానికి కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారని ప్రజాశాంతి అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రతో పాటు పలు ఎన్నికల్లో ఈవీఎమ్‌లు వద్దు, బ్యాలెట్ పేపర్ వాడమని అభ్యర్థించానని అన్నారు. ఇవాళ(ఆదివారం) విశాఖలో కేఏపాల్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. చాలా దేశాలు ఈవీఎంలు వదిలేసి, బ్యాలెట్ పేపర్స్ వాడుతున్నాయని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం అందరం కలిసి పోరాటం చేద్దాం రావాలని కేఏ పాల్ సూచించారు.

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి..

ప్రత్యేక హోదా కోసం జగన్మోహన్ రెడ్డి ఎందుకు తనతో కలసి పని చేయడం లేదని

## తీరం దాటిన ఫెంగల్ తుఫాన్.. ఏపీలో భారీ వర్షాలు




ఫెంగల్ తుఫాన్ పుదుచ్చేరి సమీపంలో తీరం దాటిందని వాతావరణ విభాగం వెల్లడించింది.

రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాలు కాకినాడ, కోనసీమ జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు

విశాఖపట్నం, : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ పుదుచ్చేరి సమీపంలో తీరం దాటిందని వాతావరణ విభాగం వెల్లడించింది.


## టీమ్ కోసం భారీ త్యాగం..




టీమ్ కోసం ఓపెనింగ్ పొజిషన్‌ను త్యాగం చేశాడు రోహిత్.

ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకునేందుకు వెనుకాడడు.

## బంగ్లాదేశ్ లో అరాచక పరిస్థితులు




బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు...

హిందువులపై దాడులు విశాఖ ఏయూ ఇంటర్నేషనల్ హాస్టల్ వద్ద హిందూ సంఘాల నిరసన

ఆందోళనకారులను అరెస్ట్ చేసిన

## ఇప్పటికీ తేలని మహా సీఎం పంచాయితీ




**రేపటితో తెరపడే అవకాశం**

**బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానన్న షిండే**

**ఫడ్నవీస్ కు తొలగిన అడ్డంకి!**


మహారాష్ట్ర సీఎం పదవిపై నెలకొన్న ఉత్కంఠ దాదాపు తొలగిపోయినట్టే. తదుపరి ముఖ్యమంత్రి రేసు నుంచి ఏక్ నాథ్ షిండే తప్పుకున్నట్టు ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది! బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా పాటిస్తానని షిండే స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏక్ నాథ్ షిండే ఆపద్ధర్మ సీఎంగా కొనసాగుతున్నారు. ఇటీవల మహాయుతి కూటమి నేతలు కీలక సమావేశం ఏర్పాటు చేయగా, ఉన్నట్టుండి షిండే అనారోగ్యం

# ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై సీఎం సమీక్ష

హైదరాబాద్‌లో ఉస్మానియా ఆసుపత్రి పనులకు సంబంధించిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర పనుల కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని

ఆసుపత్రికి నాలుగు వైపులా రహదారులు ఉండేలన్నారు.




హైదరాబాద్, డిసెంబర్ 01: నగరంలోని గోషామహల్ స్టేడియంలో నిర్మించబోయే ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులు ప్రారంభించాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లో ఉస్మానియా ఆసుపత్రి పనులకు సంబంధించిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రహదారులపై ఆయన పలు కీలక సూచనలు చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్

ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు.. తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర పనుల కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అందుకోసం అన్ని శాఖలతో సమన్వయం కోసం నోడల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ట్రంప్ నిర్ణయం.. మరో భారతీయ అమెరికన్‌కు కీలక బాధ్యతలు

## ఓ వైపు ప్రభుత్వ విజయోత్సవాలు..

### మరోవైపు ఈ బూటకపు ఎన్‌కౌంటర్ : హరీష్ రావు




- బూటకపు వాగ్దానాలు, బూటకపు ఎన్‌కౌంటర్‌లు అంటూ మండిపడ్డారు.
- ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.
- ఏడో గ్యారెంటీగా దబ్బా కొట్టిన ప్రజాస్వామ్య పాలనకు సైతం విజయవంతంగా తూట్లు పొడిచారని
- బూటకపు ఎన్ కౌంటర్‌లు రాష్ట్రంలో అశాంతిని రేపుతున్నాయని అన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
సోమవారం - 02 - డిసెంబర్- 2024

# తీరం దాటిన ఫెంగల్ తుఫాన్.. ఏపీలో భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరిలలో ఫెంగల్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది. అయితే పశ్చిమ దిశగా నెమ్మదిగా కదులుతూ రానున్న 6 గంటలలో బలహీనపడి తీవ్ర వాయుగుండంగా తుపాన్ మారనుందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆదివారం, సోమవారం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో వర్షాలు కొనసాగే అవకాశముందని వివరించింది. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తా జిల్లాలు కాకినాడ, కోనసీమ జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ఇక నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. దీంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయంది. దక్షిణ కోస్తా తీరంలో చేపల వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు వాతావరణ విభాగం స్పష్టం చేసింది. ఇక తుఫాన్ కారణంగా రాష్ట్రంలోని అన్ని పోర్టులల్లో జారీ చేసిన ప్రమాద హెచ్చరికలు ఉప సంహరించినట్లు ప్రకటించింది. అయితే తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశ ముందని హెచ్చరించింది. ఫెంగల్ తుపాన్ కారణంగా.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరు పేటలో 17 సెంటిమిటర్ల మేర వర్ష పాతం నమోదు అయిందని వాతావరణ విభాగం వెల్లడించింది. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. దీంతో తగు జాగ్రత్తలు పాటించాలని ఇప్పటికే పలు జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు ఈ తుఫాన్‌పై సీఎం చంద్రబాబు నాయుడు శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియట్ టైంలో అంచనా వేసి చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఏడాది గడువు ఇచ్చాం.. అయినా ఇలా చేస్తే ఎలా.. సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ధ్వజం

మొదటి పేజి తరువాయి

విజయోత్సవాల కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆక్షేపించారు. హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు ఏడాది గడువు ఇచ్చామని అన్నారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదని కిషన్‌రెడ్డి తెలిపారు.

## తెలంగాణలో అధికారం బీజేపీదే..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహంకారిపూరిత వైఖరినే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాలో అవుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. మోదీ నాయకత్వంలో తెలంగాణలో అధికారం బీజేపీదేనని తెలిపారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా సహాయం అందించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నుంచి నిధులు ఇస్తుందని.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు ప్రజా ఉద్యమాల ద్వారానే బుద్ధి చెప్పాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

# రైతు భరోసాపై సీఎం రేవంత్ కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొదని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. 2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

## రైతు భరోసాను కొనసాగిస్తాం..

"రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# బంగ్లాదేశ్ లో అరాచక పరిస్థితులు

మొదటి పేజి తరువాయి

గత కొంతకాలంగా బంగ్లాదేశ్ లో అరాచక పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధాని పదవి నుంచి షేక్ హసీనా బలవంతంగా తప్పుకోవాల్సి రావడం, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడడం, ఇటీవల హిందువులపై దాడులు జరుగుతుండడం తెలిసిందే. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడుల ప్రకంపనలు ఏపీలోని విశాఖలోనూ వినిపించాయి. నేడు ఆంధ్రా యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ హాస్టల్ వద్ద జనజాగరణ్ సమితి, హిందూ ధార్మిక సంఘాలు ఆందోళన చేపట్టాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ... నినాదాలు చేశారు. ఇక్కడి హాస్టళ్లలోని బంగ్లాదేశీ విద్యార్థులు వారి స్వదేశానికి వెళ్లిపోవాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో, పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. ఆందోళనకారులను అరెస్ట్ చేశారు.

# ఇప్పటికీ తేలని మహా సీఎం పంచాయితీ

మొదటి పేజి తరువాయి

పేరిట తన స్వగ్రామం వెళ్లిపోవడంతో ఆ సమావేశం జరగలేదు. దాంతో, సీఎం పదవిపై పీట ముడి పడింది. ఇవాళ మీడియాతో మాట్లాడిన షిండే.... సీఎం పదవి అంశంపై స్పందించారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై రేపు (సోమవారం) నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. "నేను ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట జవదాటనని బేషరతుగా మద్దతు ఇచ్చాను. మహారాష్ట్ర కోసం వారు ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని తెలిపాను" అని షిండే వెల్లడించారు. అంతేకాదు, షిండే తన అస్వస్థత గురించి తొలిసారిగా మాట్లాడారు. అనారోగ్యం నుంచి కోలుకుంటున్నానని, ప్రస్తుతం తన స్వగ్రామం దరే తాంబ్ లో విశ్రాంతి తీసుకుంటున్నానని చెప్పారు. గత రెండున్నరేళ్లుగా విశ్రాంతి తీసుకోకుండా పనిచేశానని, అందుకే ఇప్పుడు అనారోగ్యానికి గురయ్యానని వివరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. సొంతంగా బీజేపీ 132 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. శివసేన (షిండే) 57 స్థానాలతో సరిపెట్టుకుంది. దాంతో, బీజేపీ నేత, గత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర తదుపరి సీఎం రేసులో ముందు నిలిచారు. ఫడ్నవీస్ నే తదుపరి సీఎం చేయాలన్నది బీజేపీ అధిష్ఠానం నిర్ణయంగా తెలుస్తోంది. ఇప్పుడు షిండే వ్యాఖ్యలతో ఫడ్నవీస్ కు ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్టే భావించాలి. ఏదేమైనా రేపటితో ఈ సస్పెన్స్ కు తెరపడనుంది.

# ఓ వైపు ప్రభుత్వ విజయోత్సవాలు.. మరోవైపు ఈ బూటకపు ఎన్‌కౌంటర్ : హరీష్ రావు

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తుంటే.. మరోవైపు ఈ బూటకపు ఎన్ కౌంటర్ ఏంది? అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు అరెస్టులు, నిర్బంధాలు, కంచెలు, ఆంక్షలు.. మరోవైపు బూటకపు ఎన్ కౌంటర్‌లు రాష్ట్రంలో అశాంతిని రేపుతున్నాయని అన్నారు. అన్ని వర్గాలను మోసం చేసి ఆరు గ్యారెంటీలను అటకెక్కించారని హరీష్‌రావు ఆరోపించారు. ఏడో గ్యారెంటీగా డబ్బా కొట్టిన ప్రజాస్వామ్య పాలనకు సైతం విజయవంతంగా తూట్లు పొడిచారని ఆయన ఎద్దేవా చేశారు. బూటకపు వాగ్దానాలు, బూటకపు ఎన్‌కౌంటర్‌లు అంటూ మండిపడ్డారు. కాగా ములుగు జిల్లాలో ఇవాళ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఈ ఘటనలో ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35) తోపాటు అతని దళ సభ్యులు మృతిచెందారు. మృతుల్లో ఏటూరు నాగారం మహదేశ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు. ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్, పెద్ద మొత్తం ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.

# టీమ్ కోసం భారీ త్యాగం..

మొదటి పేజి తరువాయి




ఢిల్లీ: భారత జట్టు కోసం కెప్టెన్ రోహిత్ శర్మ ఏం చేయడానికైనా సిద్ధంగా ఉంటాడు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకునేందుకు వెనుకాడడు. జట్టు గెలుపు తప్పితే అతడికి వేరే ఆలోచన ఉండదు. గతంలో ఎన్నోసార్లు ఇది చూశాం. తాజాగా ఇది మరోమారు ప్రూవ్ అయింది. జట్టు కోసం భారీ త్యాగం చేశాడు రోహిత్. తన కంటే టీమ్ విజయానికి ఏది ముఖ్యమో అదే చేశాడు. హిట్‌మ్యాన్ తీసుకున్న నిర్ణయం ఏంటో తెలిస్తే ఎవ్వరైనా సరే ప్రశంసించకుండా ఉండలేరు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని కదా అని అనకమానరు. ఇంతకీ భారత సారథి చేసిన ఆ త్యాగం ఏంటో ఇప్పుడు చూద్దాం..

జట్టు కోసం వెనకడుగు..

టీమ్ కోసం ఓపెనింగ్ పొజిషన్‌ను త్యాగం చేశాడు రోహిత్. పెర్త్ టెస్ట్‌లో తన స్థానంలో ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కేఎల్ రాహుల్‌కు అతడు అండగా నిలిచాడు. ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు జతగా రాహుల్‌ను ఓపెనింగ్‌కు పంపాడు హిట్‌మ్యాన్. కొడుకు పుట్టడంతో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్‌కు రోహిత్ దూరమైన సంగతి తెలిసిందే. దీంతో అతడి స్థానంలో రాహుల్ ఆ మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టి సక్సెస్ అయ్యాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో జైస్వాల్‌తో కలసి తొలి వికెట్‌కు ఏకంగా 201 పరుగుల భారీ భాగస్వామ్యం జోడించాడు కేఎల్. దీంతో ఈ జోడీని మార్చొద్దని భావించాడు రోహిత్. అందుకే ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సేమ్ కాంబినేషన్ రిపీట్ చేశాడు.

స్వార్థం లేని సారథి

జైస్వాల్-రాహుల్‌తో ఓపెనింగ్ చేయించిన రోహిత్.. తాను మాత్రం నాలుగో పొజిషన్‌లో ఆడాడు. దీంతో అతడ్ని అందరూ ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. తాను రెగ్యులర్‌గా ఆడే ఓపెనింగ్ స్లాట్‌లో ఆడొచ్చు. అయినా టీమ్ కోసం సక్సెస్ కాంబోను మార్చొద్దనే ఉద్దేశంతో హిట్‌మ్యాన్ బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందకు వచ్చి ఆడటం శుభపరిణామమని.. ఇలాంటి సెల్ఫ్‌లెస్ కెప్టెన్ ఉంటే టీమ్‌కు ఢోకా ఉండదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రికార్డులు, మైల్‌స్టోన్స్ పట్టించుకోకుండా టీమ్ కోసం వేగంగా పరుగులు చేసేందుకు రోహిత్ ప్రయత్నిస్తుంటాడని.. ఇప్పుడు ఓపెనింగ్ స్లాట్‌ను కూడా త్యాగం చేసి జట్టు కోసం ఏం చేసేందుకైనా తాను సిద్ధమని మరోమారు నిరూపించాడని చెబుతున్నారు.

# దేశ భద్రతకు భంగం కలిగించేలా అక్కడ స్మగ్లింగ్: మంత్రి నాదెండ్ల

మొదటి పేజి తరువాయి




కాకినాడ పోర్టు దగ్గర తనిఖీలు ఎందుకు అని అందరూ ఆలోచనలు చేస్తున్నారని, జగన్ సిఎంగా ఉన్నప్పుడు డోర్ డెలివరీ పేరుతో 969 వాహనాలు కొని, రూ.16 వేల కోట్లు వృధా చేశారని మంత్రి ఆరోపించారు. గతంలో రేషన్ షాపుల ద్వారా పంపిణీ పదిహేను రోజులు సాగేదని, ఈ వ్యాన్ల ద్వారా జిల్లాల వారీగా ఒక నెట్ వర్క్ ఏర్పాటు చేశారని, కిలో పది రూపాయల చొప్పున ప్రజల నుంచి రేషన్ బియ్యం కొని స్మగ్లింగ్‌కు పంపుతున్నారని అన్నారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం ఎగుమతి బాగా జరిగిందని.. అరవిందో నుంచి పోర్ట్ లాక్కుని మరీ బియ్యం ఎగుమతి చేశారని.. 23,51,218 కృష్ణపట్నం, 38,2000 మెట్రిక్ టన్నులు విశాఖ నుంచి పంపారని.. కాకినాడ పోర్ట్ నుంచి కోటి 30,18, 400 మెట్రిక్ టన్నుల బియ్యం.. అంటే సుమారు 48,537 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యం ఎగుమతి చేశారని మంత్రి అన్నారు. దీని వెనుక ఎవరున్నారో బయటకు లాగుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇంత అవినీతి జరిగితే జగన్‌కు తెలియకుండా ఉంటుందా.. అని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. కార్పొరేట్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కెవి రావు కుటుంబాన్ని బెదిరించి 41శాతం వాటా రాయించుకున్నారని, పోర్ట్‌ను పూర్తి గా లాక్కుని ఈ విధంగా దందా చేయడానికి దేశ భద్రతను కూడా పక్కన పెట్టారని విమర్శించారు. భద్రత లేని పోర్ట్‌లో గంజాయి, మారణాయిధాలు రావని ఎలా చెబుతారని మంత్రి ప్రశ్నించారు. పవన్ ఇవే అంశాలను ప్రస్తావిస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారన్నారు. కాకినాడను స్మగ్లింగ్ డెన్‌గా మార్చింది ఎవరు.. ఆనాడు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. అరబిందోకి అసలైనా బాస్ ఎవరో ఇప్పుడు తెలుస్తుందని, గతంలో బియ్యం అక్రమాలు జరిగినా ఈ స్థాయిలో ఎప్పుడూ లేదని, గత ముడేళ్లల్లో కోటీ 31 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేశారన్నారు. కరోనా సమయంలో 6,300 కోట్ల రూపాయల బియ్యం తరలించారని, వ్యవస్థలను వారి గుప్పెటలో పెట్టుకుని అధికారులను వాడుకున్నారని ఆరోపించారు. కన్నబాబు, ద్వారంపూడి అప్పుడు ఎందుకు మాట్లాడడంలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ఇన్ని కోట్ల అవినీతి జరిగితే గత పాలకులకు తెలియదంటే నమ్మాలా.. నిజంగా తెలియలేదంటే... అది గత ఐదేళ్లుగా ప్రభుత్వం అసమర్థత కాదా.. అని నిలదీశారు. రేషన్ బియ్యం మాఫీయా జగన్ హయాంలొ రెచ్చిపోయిందని, జగన్ పోర్ట్‌ను తన ఆధీనంలోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. బెదిరించి, భయపెట్టి అరబిందో కు పార్టనర్ షిప్ కట్టపెట్టారని, ఈ రేషన్ మాఫియాను పూర్తి గా అరికట్టాలని మంత్రి నాదెండ్ల అన్నారు. తమ వంతుగా ఇందుకోసం చాలా కృషి చేస్తున్నామని, పవన్ కళ్యాణ్ అంత లోపలకి వెళ్లారంటే అది ప్రజల కోసమేనని అన్నారు. పేదల బియ్యం కాపాడాలనే తపనతో మేము పని చేస్తున్నామని, వ్యవస్థలను మార్చడానికి తాము కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని, దళారుల వ్యవస్థను కూడా పూర్తి గా అరికట్టాలని అన్నారు. ఈ ప్రక్షాళనలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారని, రాష్ట్రంలో రేషన్ అక్రమాలు అరి కట్టేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# జగన్‌పై కేఏపాల్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



ప్రశ్నించారు. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోర్టులో పోరాటం చేస్తున్నానని తెలిపారు. ప్రత్యేక హోదాపై తాను వేసిన పిటిషన్‌ను డిసెంబర్11వ తేదీకి వాయిదా వేసినట్లు చెప్పారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు తీవ్ర అన్యాయం చేస్తున్నారని. ప్లాంటును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వీసా దగ్గర ట్రాంప్‌నకు తనకు గొడవ వచ్చిందని చెప్పారు. అనాధికారంగా ఉన్న వారిని అమెరికా నుంచి పంపించేస్తామని ట్రంప్ అంటున్నారన్నారు. రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు మంచి వారిని కాదని..మాయ మాటలు చెప్పేవారిని నమ్ముతున్నారని కేఏపాల్ విమర్శలు చేశారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేశా..

కాగా.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తన వల్లే ఆగిపోయిందని కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దాంతో తన సత్తా ఏంటో మాజీ సీఎం జగన్, ప్రధాని మోదీకి తెలిసిందని వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో లాయర్ లేకుండా వాదించానని గుర్తుచేశారు. ఆర్డర్ తీసుకొచ్చి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేశానని కేఏ పాల్ స్పష్టం చేశారు. 'నాకున్న ఆస్తులు అమ్మైనా సరే విశాఖ స్టీల్ ప్లాంట్ సంరక్షణ కోసం పోరాడుతాను" అని కేఏ పాల్ తెలిపారు.

దేశాన్ని అదానీ, అంబానికి కట్టబెట్టడానికి ప్రయత్నాలు..

మోదీ , అమిత్ షా దేశాన్ని అదానీ, అంబానికి కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఏపీకి ఇస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం చేసేందుకు అన్ని పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా ఆపాలని రెండేళ్ల క్రితమే లేఖ రాసినట్లు చెప్పారు. అమెరికన్ ఫండ్‌ను నేరుగా అనుమతిస్తే.. కేంద్ర ప్రభుత్వానికి తానే ఫండ్ ఇస్తానని... స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకుంటామని కేఏ పాల్ స్పష్టం చేశారు.

# సంక్రాంతికైనా 'భరోసా' దక్కేనా?

- రెండు పంట కాలాల్లో అందని పెట్టుబడి సాయం
- ఏడాదిగా రైతులకు ఎదురుచూపులే...
- మంత్రి తాజా ప్రకటనతో ఆశలు




గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు రైతుభరోసా పేరిట పెట్టుబడి సాయంగా ఎకరాకు 7,500 రూపాయలు అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఆ హామీ అమలుకు నోచుకోలేదు. తాజాగా వ్యవసాయశాఖ మంత్రి చేసిన ప్రకటనతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో రైతుభరోసాపై చర్చించి సంక్రాంతి నుంచి ఈ పథకాన్ని అమలులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించడంతో ఈ యాసంగిలో పెట్టుబడి సాయం అందుతుందని రైతులు ఆశిస్తున్నారు.

## ప్రతి యేటా రూ. 360 కోట్ల వరకు పెట్టుబడి సాయం

జిల్లావ్యాప్తంగా లక్షా 90వేల పైచిలుకు రైతులకు సుమారు మూడు లక్షల డెబ్బై వేల ఎకరాల భూమి ఉన్నది. ప్రతి యేటా రెండు సీజన్లలో 350 కోట్ల నుంచి 360 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం జిల్లా రైతులకు అందేది. 2024 వానాకాలం, యాసంగి సీజన్లలో ఈ సాయం పొందలేక పోయారు. 2018లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎకరాకు ఐదు వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని అందించడానికి రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. 2018 నుంచి 2023 వరకు 12 పంటకాలాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తూ వచ్చింది. ప్రతి సీజన్‌లో 170 కోట్ల నుంచి 180 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమైంది.

## జిల్లాలో 3.5 లక్షల ఎకరాల సాగుభూమి

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పెట్టుబడి సాయాన్ని ఎకరాకు 7,500లకు పెంచి అందించాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ హయాంలో సాగులో లేని భూములకు, రియల్ ఎస్టేట్ భూములకు, వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు సాయం అందించడంతో ప్రభుత్వ నిధులు బడాబాబుల జేబుల్లోకి వెళ్లాయనే విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించి రైతుల అభిప్రాయాలు తెలుసుకుని, విధివిధానాలు ఖరారు చేయాలని కోరింది. పార్లమెంట్ ఎన్నికలు, ఇతరత్రా కారణాల నేపథ్యంలో కేబినెట్ సబ్ కమిటీ అన్ని జిల్లాల్లో పర్యటించి నివేదిక ఇవ్వలేక పోయింది. సంక్రాంతి నుంచి రైతుభరోసా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో డిసెంబరు నెలలో సబ్ కమిటీ నివేదిక రూపొందించి కేబినెట్‌కు సమర్పిస్తుందని తెలిసింది. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకు ఆమోదముద్ర వేస్తారని ఆశిస్తున్నారు. అదే జరిగితే 2024-25 యాసంగి సీజన్‌కు రైతులకు ఎకరాకు 7,500 చొప్పున రైతు భరోసా సాయం అందనున్నది. ప్రస్తుతం జిల్లాలో 3.5 లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నది. పెద్ద, చిన్న రైతుల అని తేడా లేకుండా అందరు రైతులకు రైతుభరోసా సాయం అందిస్తే జిల్లా రైతులకు 262.5 కోట్ల రూపాయల సాయం అందనున్నది.

## బోనస్‌పై రైతుల్లో చర్చ

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం సన్న వరి రకాలను పండించిన రైతులకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్‌ను అందిస్తున్నది. సన్న వరి రకాలకే కాకుండా అన్ని రకాల వరి ధాన్యంపై బోనస్ ఇవ్వాలని రైతులు కోరుకుంటున్నారు. పెట్టుబడి సాయంగా ఎకరాకు 7,500 రూపాయలు ఇవ్వడానికంటే క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే తమకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చుతుందని రైతులు అంటున్నారు. జిల్లాల్లో 40 శాతం సాగు భూముల్లో కౌలు రైతులే పంటలు పండిస్తున్నారు. పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తే కౌలు రైతులు లాభపడతారు. భూములు సాగు చేయకున్నా పెట్టుబడి సాయం, కౌలు పొందుతూ భూ యజమానులు లాభపడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. బోనస్ ఇవ్వడం ద్వారా కౌలు రైతులు ప్రయోజనం చేకూరుతుంది.

# ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై సీఎం సమీక్ష

ఉస్మానియా ఆసుపత్రిని గోషా మహల్ స్టేడియంకు తరలించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. గోషా మహల్‌లో దాదాపు 32 ఎకరాల్లో పోలీస్ స్టేడియం, పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కొత్త ఆసుపత్రిని నిర్మించాలని.. ఆ క్రమంలో అందుకు సంబంధించిన స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖకు బదిలి చేయాలని అధికారులకు గతంలో సీఎం ఆదేశించిన విషయం విధితమే.

## తీరం దాటిన ఫెంగల్ తుఫాన్.. ఏపీలో భారీ వర్షాలు

ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.రాబోయే 50 ఏళ్ల అవసరాలను బేరేజు వేసుకుని కొత్త ఆసుపత్రికి రూప కల్పన చేయాలన్నారు. ఆసుపత్రికి నాలుగు వైపులా రహదారులు ఉండేలన్నారు.

## ప్రధాని మోదీకి వైసీపీ ఎంపీ లేఖ

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ చిక్కులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇక గోషామహాల్‌లోని పోలీస్ స్టేడియం వైద్య ఆరోగ్య శాఖకు బదలాయించడంతో.. ప్రత్యామ్నాయ స్థలాన్ని పోలీస్ శాఖకు కేటాయించాలని సీఎం ఆదేశించారు.

## పోలి పాడ్యమి రోజు.. ఇలా చేస్తే..

అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి వందల ఏళ్ల నాటి చరిత్ర ఉంది. ఆ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. ఇది హెరిటేజ్ భవనాల జాబితాలో ఉండడంతో కూల్చివేతకు అవరోధం ఏర్పడింది. దీంతో సుమారు నాలుగేళ్ల క్రితం నాటి సీఎం కేసీఆర్.. ఈ భవనాన్ని మూసివేయాలని నిర్ణయం తీసుకోగా.. నేటికి కొత్త భవనం నోచుకోలేదు.

## చికెన్ ధరలకు రెక్కలు..!



అయితే ఆ భవనంలో ఆసుపత్రి కొనసాగుతుంది. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు.. ఇక్కడ పనిచేసే సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం మారడంతో.. సీఎం రేవంత్ రెడ్డి కొత్త ఉస్మానియా ఆసుపత్రి గోషా మహల్ స్టేడియంలో నిర్మించాలని నిర్ణయించారు.




## సామాన్యులకు షాక్.. భారీగా పెరిగిన కోడిగుడ్ల ధరలు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 1, ఏపీ %ఽ%, తెలంగాణ

సామాన్యులకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. కోడిగుడ్ల ధరలు మరింత పెరిగాయి. దేశవ్యాప్తంగా కోడి గుడ్ల ధరలు విపరీతంగా పెరిగాయి. హోల్ సేల్ మార్కెట్లలో ధర రూ. 5.90పై.లుగా ఎన్ఇసీసి ఖరారు చేసింది. దీంతో రిటైల్ మార్కెట్లలో రూ. 6.50 నుంచి 7 రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. చలికాలంలో గుడ్డు ధరలు పెరగడం చాలా కామన్. దానికి గల కారణం చలికాలంలో గుడ్డు వినియోగం పెరుగుతోంది. క్రిస్మస్, న్యూ ఇయర్ కోసం కేకుల తయారీలో కోడి గుడ్లను వాడడం వల్ల రేట్లు పెరిగినట్లుగా తెలుస్తోంది. ముందు ముందు కోడిగుడ్ల ధరలు మరింత పెరగవచ్చని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో సామాన్యులు షాక్ అవుతున్నారు.





## నిరుపయోగంగా బస్సు షెల్టర్లు కొయ్యలగూడెంలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్.


జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 01,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని పలుచోట్ల ఉన్న బస్సు షెల్టర్లు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులకు నిరుపయోగంగా మారాయి. కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం రోడ్డులోని ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ వద్ద ముళ్ళపొదలు పెరిగి ప్రయాణికులు నిలవడానికి కూడా వీలు లేకుండా మారింది. అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరింది. జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా బస్సు షెల్టర్ లను నిర్మించాలి అని ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా అంకాల గూడెం నరసన్న పాలెం గవరవరం పొంగుటూరు ఆరిపాటి దిబ్బలు అచ్యుతాపురం గ్రామాల వద్ద ఉన్న బస్సు షెల్టర్లు ప్రయాణికులకు వణువుగా లేకపోవడంతో ఎండా, వానలకు నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుంది. ప్రధాన రహదారుల పునర్వ్యవస్థీకరణ సమయాలలో కాంట్రాక్టర్లు "మమ" అనిపించుకోవడానికి బస్సు షెల్టర్లను నిర్మించారు కానీ వాటి మనుగడ మరియు ప్రజల అవసరార్థం దిశలో నిర్మించలేదు అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో జంగారెడ్డిగూడెం కొవ్వూరు తాడేపల్లిగూడెం కన్నాపురం వైపులలో ఉన్న ప్రధాన రహదారుల వద్ద ప్రయాణికులుకు అనుకూలంగా బస్సు షెల్టర్ లను నిర్మాణం చేయాలి అని ప్రజలు కోరుతున్నారు.



## తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 1, మాచర్ల. మాచర్ల పట్టణానికి చెందిన మూడు ఏళ్ల బాలుడు ఆదివారం తప్పిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు వాట్సాప్ గ్రూప్ లలో వరుడు ఫోటోతో సందేశం ప్రచురించబడింది. దీంతో స్థానికులు బాలుడిని గుర్తించి పట్టణ పోలీసులకు అప్పగించారు. బాలుడు తల్లిదండ్రులు సందేశం చూసి పోలీస్ స్టేషన్ ను సంప్రదించగా పూర్తిస్థాయిలో విచారించి బాలుడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు . దీంతో బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## బండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలి

## మంత్రిని కోరిన బండెన్నస్వామిగుడి

## పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి

చిన్నమండెం, జనసముద్రం డైలీ పేపర్ డిసెంబర్ 1:–బి కొత్తకోట మండలంలోని బీరంగి నుంచిబండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని ఆదివారం చిన్నమండెం మండలంలోని మంత్రి నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారిని బండెన్నస్వామిగుడిపీఠాధిపతి లక్ష్మీపతి స్వామి కోరారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...బండెన్నస్వామిగుడి వరకు సిసి రోడ్డు నిర్మించేందుకు తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్వామివారికి తెలిపారు.

# కంభంపాడు గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం






జనసముద్రంన్యూస్, డిసెంబర్ 1 మాచర్ల రూరల్.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు గురజాల ఆర్డీవో వారి యొక్క సూచనల మేరకు పల్నాడు జిల్లా గురజాల సబ్ డివిజన్లోని మాచర్ల మండలం కంభంపాడు గ్రామంలో 30. 11. 2024 శనివారం రాత్రి పౌర హక్కుల దినోత్సవం నిర్వహించినట్లు గురజాల డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు ప్రతి మండలములో నెల చివరి తేదీ అనగా 30వ తేదీన ఒక పౌరహక్కుల దినోత్సవం జరపాలని ఆదేశించడంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గోవింద రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వారికి పౌర హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ సమాజంలో ఎలాంటి యువక్షకు గురికాకుండా ఎలా ఉండాలి అనే దానిపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాచర్ల రూరల్ ఎస్సై ఎం. నారాయణ హాజరై మాట్లాడుతూ మీరు సమాజంలో ఎలాంటి వివక్షకు లోనైనా సరే భయపడకుండా ధైర్యంగా మా దగ్గరకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని మీకు తగిన న్యాయం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ,అంతేకాకుండా పౌర హక్కుల గురించి మీరు బాగా తెలుసుకొని ఆ హక్కుల కోసం మీరు పోరాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. గురజాల డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు మాచర్ల మండల న్యాయ సేవ కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ మీ కాలనీలో మీరు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్ని సరే మా దృష్టికి తీసుకురావాలని అంతేకాకుండా మీ పిల్లలను గాని మిమ్మల్నిగాని ఎవరైనా ఇబ్బంది పెట్టినా, అనరాని మాటలతో దూషించినా సరే నిర్భయంగా మాకు తెలియజేయవచ్చని తెలిపారు .అంతేకాకుండా మీ పిల్లలకు ముఖ్యంగా బాలికలకు 18 సంవత్సరాలు లోపు పెళ్లిళ్లు చేయవద్దని, చదువును మధ్యలో ఆపివేయ వద్దని ఈ విధంగా ఎవరైనా చేస్తే వారు చట్టారీత్యా నేరస్తులవుతారని, మీతో పాటు మిమ్మలను ప్రోత్సహించిన వారిని కూడా నేరస్తులుగా పరిగణిస్తామని గోవింద రెడ్డి తెలిపారు. మీ పిల్లల్ని చదివించుకోవడానికి మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా సరే మా దృష్టికి తీసుకువస్తే ఆంధ్రప్రదేశ్లోని వివిధ స్కూల్స్ లో మేము జాయిన్ చేసి మీకు ఉచితంగా విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మీ కాలనీలో మీరు ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా ఒకరి మీద ఒకరు ఈర్ష్య, అసూయలకు లోను కాకుండా చిన్న చిన్న విషయాలకే గొడవలు పెట్టుకుని పోలీస్ స్టేషను చుట్టూ , కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీ ధోరణి అవలంబించుకోవాలని మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. మాచర్ల రూరల్ ఆర్ఐ భాస్కర్ రావు మాట్లాడుతూ మీకు న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సరే మీరు ఉచితంగా న్యాయాన్ని పొందవచ్చు అని, మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా భయానికి గురి కాకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఉచితంగా గవర్నమెంట్ లాయర్ తో న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమములో కంభంపాడు గ్రామ సర్పంచ్ దేవరాయి యశోదమ్మ , వి.ఆర్.ఓ.చంద్రశేఖర్, సెక్రటరీ బి.వెంకటేశ్వర్లు, రూరల్ ఏఎస్ఐ మోసే పాల్గొన్నారు.



## కళ్యాణోత్సవానికి సిద్ధమైన కార్తికేయ ఆలయాలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, డిసెంబర్ 01,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో టెంపుల్స్ సెంటర్లో షష్టి ఉత్సవాలకు ముస్తాబైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, షష్టి ఉత్సవాలకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలు శరవేగంగా ముస్తాబవుతున్నాయి. ఈనెల ఆరవ తేదీ సాయంత్రం ఆలయాల వద్ద కల్యాణోత్సవాలు మరుసటి రోజు ఏడవ తేదీ షష్టి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. బయ్యన్నగూడెం లో ప్రసిద్ధిగాంచిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంతో పాటుగా, కొయ్యలగూడెం లోని కన్నాపురం రోడ్డు తాడేపల్లిగూడెం రోడ్డు లలోని ఆలయాలు, మంగపతిదేవిపేట, బోడిగూడెం, దిప్పకాయలపాడు, కన్నాపురం, రాజవరం, ఎర్రంపేట, నరసన్న పాలెం, సరిపల్లి తదితర మరో పది గ్రామపంచాయతీల పరిధులలో ఉన్న సుబ్బారాయుడి ఆలయాలు,2 పుట్టల వద్ద ఉత్సవ నిర్వహణ పనులను వేగవంతం చేశారు. టెంపుల్స్ సెంటర్లోని మదన గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించారు. గ్రామీణ ప్రాంత వాసులు అత్యంత వేడుకగా నిర్వహించుకునే షష్టి ఉత్సవాలు ఐదు రోజులపాటు కొనసాగనున్నాయి.



## లోడి నిఖా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ ,1

రాయచోటి పట్టణం లయ గార్డె న్ ఆదివారం రోజు జరిగిన రాయచోటి నియోజకవర్గం బోనమల వాస్తవ్యులు లోడి బషీర్ ఖాన్ కుమారుడు లోడి వసీమ్ ఖాన్ ఖతీఫ్ జుబేదా గార్ల నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



## బండపల్లి హరిజనవాడలో నూతన బోరును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 1:–

రామాపురం మండలం, బండపల్లె హరిజనవాడలో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరించేందుకు చర్య చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు బండపల్లి గ్రామానికి చేరుకోగానే ప్రజలు గజమాలతో ఘనస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు మల్లిడి సాంబశివారెడ్డి శ్రీమతి వారి భార్య వీరలక్ష్మి జ్ఞాపకార్థం స్వాములు కి అన్నదానం



జనసముద్రం న్యూస్: బిక్కవోలు,డిసెంబర్:01తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములు కు అన్న దాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 37వరోజు మాల ధారణ చేసిన స్వాములు కి కార్తీక శనివారం సందర్భం గా కీర్తిశేషులు మల్లిడి సాంబశివరెడ్డి శ్రీమతి వీరలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లిడి సత్యనారాయణ రెడ్డి(రాజా)శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మల్లిడి సత్యనారాయణ రెడ్డి(రాజా) శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు వారి కుమారుడు శ్యామ్ సుందర్ రెడ్డి,వారి కుమార్తె నిహారికారెడ్డి, మరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బెళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.





## ఎడ్ల బల ప్రదర్శన పోటీలను తిలకించిన ఎంపీ, ఎమ్మెల్యే

జన సముద్రం న్యూస్ కారంపూడి, డిసెంబర్ 1.

పల్నాడు జిల్లా కారంపూడి లో జరుగుతున్న పల్నాటి వీరుల ఉత్సవాల్లో భాగంగా ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ పోటీలను నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ కృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తిలకించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి, మాచర్ల మండలాల ఎన్డీయే కూటమి నాయ కు లు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## నామాలగుట్టపై మకర జ్యోతి వరకు నిత్యం అన్నదాన కార్యక్రమం

లక్కిరెడ్డి పల్లె రిపోర్టర్ రాయ చోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1

మండలంలోని నామాలగుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎర్ర సాని గంగిరెడ్డి మనవడు ఎర్ర సాని రమేష్ కుమార్ రెడ్డి కుమారుడు సోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శివ శంకర్ రెడ్డి,చెల్లు గంగరాజు, గురు స్వాములు వెంకటేష్, సుధీర్ కుమార్, గంగాధర్ రాజు, బుజ్జి లు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి పూజాతి కార్యక్రమాలు నిర్వహించి, అయ్యప్ప మాలధారణ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రతి ఏడాది కార్తీక మాసం మొదలుకొని సంక్రాంతి వరకు నామాల గుట్టపై దాతల సహకారంతో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అదానీ సంస్థతో చేసుకున్న ఒప్పందాలన్నీ అక్రమ ఒప్పందాలే

## జిల్లా సదస్సులో అజశర్మ, గంగారావు ఆరోపణ



జానసముద్రం న్యూస్,విశాఖపట్నం,నవంబర్30,

రాష్ట్రంలో గౌతం అదానీ సంస్థతో చేసుకున్న ఒప్పందాలన్నీ రాష్ట్ర రాజకీయ పార్టీలకు ముడుపులు చెల్లించి చేసుకున్న ఒప్పందాలేనని, ఇవి అక్రమ ఒప్పందాలేనని ఉత్తరాంధ్ర అభివృద్ధివేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జివిఎంసి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావులు ఆరోపించారు.సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం డాబాగార్డెన్స్ దరి అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో అదానీ ముడుపులు విద్యుత్ ఒప్పందాలు%-%ఆంధ్రరాష్ట్ర రాజకీయపార్టీల పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించింది. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు అజశర్మ, గంగారావులు ముఖ్యవక్తలుగా పాల్గొని ప్రసంగించారు.అజశర్మ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో 2029 కోట్ల రూపాయలు గౌతం అదాని గత ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించినట్లు అమెరికా న్యాయవ్యవస్థ ఫెడరల్ పాసిక్యూటర్లు నవంబరు 20న బయపెట్టారన్నారు. నేటికీ పదిరోజులు గడుస్తున్నా ముడుపులు చెల్లించిన అదానీపైన గాని, ముడుపులు పుచ్చుకున్నవారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేసారు. ఈ కుంబకోణాన్ని బయపెట్టింది అమెరికా సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమీషన్ (ఎస్ఇసి). ఇది మన దేశంలో అవినీతి నిరోధక చట్టం లాంటిదన్నారు. ఈ ముడుపులు చెల్లించినట్లు అదానీ దాచిపెట్టారని, ఎటువంటి విచారణ జరపకుండా అడ్డుకున్నారన్న ఆరోపణతో ఎస్ఇసి కోర్టులో కేసువేసిందన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక భారతదేశ సంపదను, వనరులను అదానీకి దోచిపెట్టారన్నారు. విద్యుత్, రైల్వే, ఎయిర్ ఇండియా, పోర్టులు, రోడ్లు, బొగ్గు, ఇనుప ఖనుజం వంటి అనేకవాటిని అదానీ పరం చేయడంతో ప్రపంచంలోనే కుబేరుల జాబితాలోకి వెళ్ళారని గుర్తుచేసారు. మోడీ అధికారంలోకి రాకముందు దేశంలో అతి చిన్న పెట్టుబడిదారుడన్నారు. సోలార్ విద్యుత్ సెకీ ద్వారా ఒప్పందం చేసుకొని అదానీ సంస్థ నుండి అధిక ధరకు కొనుగోలు చేసుకునే విధంగా ఈ ఒప్పందం ఉండటం మూలంగా వినియోగదారులపై పెనుభారాలు పడతాయన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు పంపిణీ బాధ్యత కూడా అదానీ సంస్థకే కట్టబెట్టడం వెనుక భారీ ముడుపులు చెల్లించారన్నారు. బంగ్లాదేశ్‌కు విద్యుత్ అవసరాలు భారత్ తీర్చుతుందని మోడీ చెప్పి 2015లో అదానీ సంస్థతో ఒప్పందం చేయించి, బంగ్లాదేశ్‌కు జార?ండ్ నుండి సరఫరా చేస్తున్నారన్నారు. అదానీ ఉత్పత్తి చేయని సంస్థలను కూడా సృష్టించి ప్రజల సంపదను కొల్లగొట్టడం గతంలో అనేకం బయటపడ్డాయన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకే చాలా నష్టదాయకమైన చర్య అన్నారు. రాష్ట్ర సంపదను అదానీ పరంచేయడంలో రాష్ట్ర అధికార, ప్రతిపక్షపార్టీలుబి.గంగారావు మాట్లాడు తూ సోలార్ విద్యుత్‌కు ఎపిలో గత ప్రభుత్వం అల్లూరి జిల్లాలో ఉన్న భూములన్నీ అదానీకి కట్టబెట్టిందన్నారు. దీనికి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నట్లుగా అమెరికా న్యాయవ్యవస్థ వెల్లడిరచిందన్నారు. ఎపిలో ప్రభుత్వ ఆధీనంలో ఉండే సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రైవేట్ సంస్థల నుండి విద్యుత్‌ను కొనుగోలు చేసుకునే విధంగా చర్యలున్నాయన్నారు. అందులోనూ విద్యుత్ కొనుగోలు చేసినా చేయకపోయినా తప్పనిసరిగా డబ్బులు చెల్లించాలని ఒప్పందం కుదుర్చుకోవడం దురదృష్టకమన్నారు. మన రాష్ట్రానికి రెండు గిగావాట్లు విద్యుత్‌ను కేంద్రం నుండి కొనక్కుంటున్నామని కానీ మన అవసరాలకు మించి కొనుగోలు చేసుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారన్నారంటే అదానీ లాభాలకోసం రాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టడమేనన్నారు. రాష్ట్రంలో గంగవరం పోర్టు, కృష్ణపట్నం పోర్టులను అదానీకి కట్టబెట్టారన్నారు. సాగర తీరంలో సాండ్ మైనింగ్, కాపులుప్పాడ డేటా సెంటర్, అప్పికొండ వద్ద డీశానిటేషన్ ప్లాంట్ వంటివి అప్పగించారన్నారు. ఈ ఒప్పందాలన్నింటిలోనూ వైసిపి, టిడిపి, జనసేన పార్టీల యొక్క పాత్ర కీలంగా ఉందన్నారు. ఈ ఒప్పందాలన్నీ ఐదేళ్ళలో జరిగినవి కావని టిడిపి హయాంలోకూడా అనేకం జరిగాయన్నారు. అదానీకి రాష్ట్ర సంపదను దోచిపెడుతున్నా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నోరుమెదపటం లేదన్నారు. విద్యుత్ డిస్కంలను ముక్కలు చేయడంలోనూ, ప్రైవేట్ డిస్కంలు రావడంలో చంద్రబాబు పాత్ర ఎక్కువగా ఉందన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2020లో మోడీ తీసుకువస్తే దానిని అమలుకు రాష్ట్రంలో ఈ మూడు పార్టీలు మద్దతు తెలియజేయడంతో నేడు విద్యుత్ భారాలు భారీగా పెరుగుతున్నాయన్నారు. అందుకే చంద్రబాబు జగన్‌పైన, అదానీపైన కేసులు పెట్టి అరెస్టుచేయకుండా మాయమాటలు చెప్పి దాటవేస్తున్నారన్నారు. విశాఖకు, ఆంధ్రరాష్ట్రానికి తీవ్ర నష్టం చేసే అదానీ గ్రూపుతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దుచేయాలని, గంగవరం పోర్టు ను స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలని, డేటా సెంటర్, సాండ్‌మైనింగ్‌ను, సౌర విద్యుత్ ఒప్పం దాలను రద్దుచేయాలని డిమాండ్ చేసారు.

# ప్రజలకు మంచి చేసినప్పుడు..వారి నుండి వచ్చే అభినందనలే నాకెంతో ఇష్టం:పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.01.ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపిన కూటమి శ్రేణులు..అభిమానులు..అధికారులు.. ఆశీస్సులు అందించిన గుడివాడ ప్రజలుగుడివాడ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే రాముకు భగవంతుని ఆశీస్సులు ఉండాలి: ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు..కూటమి నేతలుగుడివాడ కోల్పోయిన 20 ఏళ్ల అభివృద్ధిని సాధించడమే తన లక్ష్యం: ఎమ్మెల్యే రాము అభివృద్ధి పథంలో గుడివాడను తీసుకెళ్లి...ప్రజలకు మంచి చేయడంలో విజయం సాధించినప్పుడు..ప్రజల నుండి వచ్చే అభినందనలు తనకు ఎంతో ఇష్టమని... ప్రజల ఆశీస్సులే నాకు శ్రీరామరక్షని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గొర్జి సత్యనారాయణ ,బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, పెద్ద సంఖ్యలో అభిమానులు ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు కూటమి నాయకులు, పార్టీల శ్రేణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో అభిమానులు జ్ఞాపికలు, నోట్ పుస్తకాలు, పూల మొక్కలతో ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయగా.. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆశీస్సులు అందిస్తూ ఎమ్మెల్యే రాము పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము నాయకులకు తినిపించారు. శాలువాలు, పూలమాలలతో ఎమ్మెల్యే రామును సత్కరించేందుకు అభిమానులు ప్రయత్నించగా.. తనకు సత్కారాలు వద్దని ఆయన సున్నితంగా తిరస్కరించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆలింగణం చేసుకుంటూ ఎమ్మెల్యే రాముకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు.గుడివాడ ప్రజల ఆశీస్సులె తనకు ముఖ్యమని.. ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతలు విజయవంతంగా నిర్వహించిన రోజు ప్రజల నుండి సత్కారాల స్వీకరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ కోల్పోయిన 20 ఏళ్ల అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళతానని ఈ సందర్భంగా రాము అన్నారు.గుడివాడ నియోజకవర్గ ప్రజల మన్ననలతో.. గుడివాడను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రాముకు భగవంతుని ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. గుడివాడ అభివృద్ధికి రాము చేస్తున్న కృషిలో తామంతా భాగస్వామ్యం అవుతామని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు.గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్,చేకూరి జగన్మోహన్రావు, గుడివాడ 36 వార్డులు, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని గ్రామాలకు చెందిన కూటమి నాయకులు, ప్రజలు... నియోజకవర్గ పరిధిలోని మండల పరిషత్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, దేవాదాయ, సచివాలయ, వ్యవసాయ, పురపాలక, ఇరిగేషన్, విద్యుత్, ఎక్సైజ్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులు.. చిన్న తరహా పరిశ్రమల నిర్వాహకులు,గుడివాడ లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్, తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు...గుడివాడ కర్ణ భక్తుల సంఘం, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం, పండ్ల వర్తక సంఘాల నాయకులు పెద్దలు,పలు కార్మిక సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు, యాదవ సంఘం నాయకులు, మహిళా సంఘాల నాయకులు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు, గుడివాడ బీసీ సంఘం, మై_నార్టీ, విశ్వబ్రాహ్మణ, మత్స్యకార, వైశ్య సంఘాల నాయకులు, వేలాదిగా గుడివాడ ప్రజలు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు వివిధ రూపాల్లో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



# తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమం

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు



జనసముద్రంన్యూస్, చిలకలూరిపేట, డిసెంబర్ 1.తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం చిలకలూరిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం 1.122024 ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకత్వంతో పాటు చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జ్, నియోజకవర్గ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నియోజకవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి అందజేసే 20 లక్షల ప్రమాద బీమా కు అయ్యే ప్రీమియం ఖర్చును తానే స్వయంగా అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇల్లు లేని వారందరికీ ఇల్లు అందించే కార్యక్రమం నెరవేరుస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# కారంపూడి లో ఘనంగా జరిగిన పల్నాటి వీరుల మహోత్సవం



జనసముద్రం న్యూస్, కారంపూడి, డిసెంబర్ 1.

కారంపూడిలో వైభవంగా జరుగుతున్న పల్నాటి వీరుల మహోత్సవంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. రెండవ రోజు వేడుకల్లో భాగంగా రాయబార ఘట్టం సందర్భంగా అంకాలమ్మ, చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వీరుల దేవాలయంలో స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. కారంపూడి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల ఎడ్ల బల ప్రదర్శన పోటీలను తిలకించారు. ఈ ఉత్సవాలు పల్నాటి వీరుల పౌరుషాలకు ప్రతీక అని అన్నారు. భగవంతుని దయతో, ప్రజల ఆశీస్సులతో కట్టబెట్టిన ఈ పదవులతో పల్నాడు ప్రజలకు మేలు చేయాలని కృషి చేస్తున్నామని, అభివృద్ధి సాధించేందుకు పాటు పడుతున్నట్లు చెప్పారు. వరికెపూడిసెల ప్రాజెక్టును పూర్తి చేసి పల్నాడుని, సస్యశ్యామలం చేస్తామని, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందిస్తామని చెప్పారు. మంచి చేయకపోతే మనిషికి సంతృప్తి ఉండదు అని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రామాపురం మండల ప్రజలకు విజ్ఞప్తి . రాజంపేట పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిడిలే మహేష్



రామాపురం – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,1

సోమవారం రామాపురం మండలం లో మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ కు హాజరుకానున్న రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి. మండల ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు సమస్యలను ఉన్నవారు దరఖాస్తులతో మంత్రిగారి దృష్టికి తీసుకొస్తే అధికారుల సమక్షంలో పరి ష్కారం చేయబడతాయి .మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



# నియోజకవర్గంలోని యువతి, యువకులు విరివిగా టిడిపి సభ్యత్వం పొందాలి

## సభ్యత్వ నమోదులో దూసుకెళ్తున్న మంత్రి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జన్మదిన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 1:-

రాయచోటి నియోజకవర్గంలోని యువతీ యువకులు విరివిగా టిడిపి సభ్యత్వం పొందాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని 4వ వార్డు కొత్తపల్లిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024-26 కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్రంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందాలన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దూకుడు పెంచడంతో రాయచోటి పట్టణంలోని కొత్తపల్లిలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరై టిడిపి సభ్యత్వ నమోదు పొందారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాళాపురం గ్రామంలో ఘనంగా "అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం"

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01 ( పామిడి రూరల్ )

పామిడి మండల పరిధి లో ఉన్న కాళాపురం గ్రామంలో మారపరెడ్డి నిరంజన్ రెడ్డి, తన ఇంటి నందు ఆదివారం రోజున గురుస్వామి ప్రసాద్ స్వామి, మరియు ఆయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా భక్తితో అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు శివమాల ధరించిన భక్తులు ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు ఘనంగా పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి గణపతిపూజ, లక్ష అర్చన, పంచామృతాభిషేకం, సుబ్రహ్మణ్యం స్వామి, అమ్మవారి అభిషేకం వంటి పూజా కార్యక్రమంలో కన్నె స్వాము లు, మణికంఠ స్వాములు, ఆటపాటలతో కార్యక్రమాలను,నిర్వహించారు.ఈ కార్యక్ర మనికి అన్నదానం దాత మారపరెడ్డి నిరంజన్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా ఈ పడిపూజ కార్యక్రమాన్ని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,కి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ యువనేత పవన్ గౌడ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 01 ( పామిడి )

గుంతకల్లు మున్సిపాలిటీలోని 12వ వార్డు తెదేపా ఇంచార్జి, సీనియర్ నాయకుడు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్. ఏపీ యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికవ్వడం జరిగింది. తెదేపా రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి, 25వ వార్డు కౌన్సిలర్, యువ నేత ఆర్.పవన్ కుమార్ గౌడ్ ఆదివారం రోజున తెదేపా శ్రేణులతో కలిసి మస్తాన్ యాదవ్ నివాసానికి వెళ్లి శాలువాతో కప్పి పూలమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం బూత్ లెవల్ కోఆర్డినేటర్ ముక్కనగారి రామాంజనేయులు,తెదేపా పార్లమెంట్ కురుబ సంఘం అధ్యక్షులు కురుబ చంద్రశేఖర్, పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మిదేవి,నియోజకవర్గం తెలుగు మహిళ నాయకురాలు,జయమ్మ, మాధవి, లీలావతి, పద్మ మరియు నియోజకవర్గం తెలుగుయువత సభ్యులు భూషి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్, రామాంజినేయులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంకితభావంతో విధులు నిర్వహించాలి: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు:

జన సముద్రం న్యూస్ భీమారం: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ ను జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆదివారం రోజున సందర్శించారు విలేకరుల సమావేశంలో ఏసీ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసులు పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని గంజాయి గుడుంబా పేకాట రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలని భీమారంపోలీస్ స్టేషన్ కు నూతనంగా ప్రభుత్వం కానిస్టేబుల్లను కేటాయించిందని కానిస్టేబుల్ లకు విధులు క్రమశిక్షణ తదితర అంశాల గురించి పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలు ఫిర్యాదులతో మర్యాదగా మాట్లాడాలని నీతి నిజాయితీగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు వారి వెంట శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ భీమారం ఎస్సై శ్వేతా ఉన్నారు



## విఎన్ఆర్ ఆత్మీయ సదస్సుకు బయలుదేరిన విఎన్ ఆర్ యువ నాయకులు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్) పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో జరగనున్న పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం భారీ బహిరంగ సభకు హుజురాబాద్ నుండి విఎన్ఆర్ యువ నాయకుడు కర్ర శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ నినాదాలు చేస్తూ ద్విచక్ర వాహనాలపై కరీంనగర్ కి తరలి వెళ్లారు .తరలి వెళ్లిన వారిలో విఎన్ఆర్ యువ నాయకులు కర్రె శ్రీధర్ రెడ్డి, అల్లాడి ఉమా శంకర్, కేతిరి కొండల్ రెడ్డి ,మాడ శ్రీకాంత్ రెడ్డి ,సంపత్ గౌడ్, మట్టేల సంపత్, రాజు ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ,అమన్ జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ మధిర, 01, డిసెంబర్

ఈరోజు మధిర పట్టణంలో గల ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నందు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మరియు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ కుమారుడు మేకల ఆమన్ జన్మదిన వేడుకలు ఆర్కే ఫౌండేషన్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నా కుమారుని పుట్టినరోజు వేడుకలు ఆర్కే ఫౌండేషన్ లో ఇంతమంది వృద్ధులు అనాధల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు, ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ గారిని, వారి సతీమణి దోర్నాల జ్యోతి గారిని ఇంత మంది అనాధలు చేరదీసి ఎంతో ప్రయాసపడి నడిపించడం మామూలు విషయం కాదని కాబట్టి, వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మేకల కోటేశ్వరి మేకల ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు




## టీ యస్ యు టీ యఫ్ లో చేరిన పి ఆర్ టి యూ మధిర మండల మాజీ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన పీ ఆర్ టి యఫ్ మాజీ సభ్యుడు మహమ్మద్ రఫీ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర 01, డిసెంబర్ టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మరియు మధిర మండల నాయకత్వం ఆధ్వర్యంలో యుటిఎఫ్ లో చేరిక విద్యారంగ అభివృద్ధికి మరియు ఉపాధ్యాయ రంగానికి చేస్తున్న కృషికి, యుటిఎఫ్ నాయకత్వం అంకితభావం, క్రమశిక్షణ, అవినీతికి వ్యతిరేకంగా చేసే పోరాటం, ఉపాధ్యాయుల కోసం అందించే సర్వీస్ చూసి ఇష్టంతో టీఎస్ యుటిఎఫ్ లో చేరుతున్నట్లు మధిర మండల మహాసభలో ప్రకటన చేసిన రఫీ.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

### గోదావరి జలాలు అందించే వరకు పోరాడుదాం

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించి,ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామంలోని రైతాంగానికి మూసీ నీళ్లకు బదులుగా గోదావరి నది జలాలు అందించే వరకు పోరాడుతామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాల ప్రకటించి నేటికీ అమలు చేయలేదని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఎందుకు హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.ప్రజలు ఇండ్లు లేక గత ప్రభుత్వము ఇవ్వక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా వెంటనే ఈ ప్రభుత్వము ఇండ్లను మంజూరు చేసి అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని కోరారు.రేషన్ కార్డులు,పెన్షన్లు కూడా వెంటనే ఇవ్వాలని అన్నారు.మండలంలో భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నవారికి నూతన పాసుబుక్కులు ఇవ్వాలని అన్నారు.ఆనాడు సిపిఎం ఆధ్వర్యంలో ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు లేకపోవడంతో బునాదిగాని కాలువ కోసం పోరాడి సాధించామని కానీ ఆ మురికి నీరు నేడు అనేక రకాలైన జబ్బులకు కారణం అవుతున్నాదని ఆవేదన వెలిబుచ్చారు.భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి ఆ ప్రాజెక్టులోని నీటిని వడపర్తి కత్వ నింపి భువనగిరి చెరువు ద్వారా అనాజిపురం,నందనం,నమత్ పల్లి చెరువులను నింపడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి స్వచ్ఛమైన నీరు అంది అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రాంత రైతాంగం కోసం గోదావరి జలాలు సాధించేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాడుతామని ఆ పోరాటాలకు ప్రజలు,రైతులు కలిసి రావాలని నర్సింహ పిలుపునిచ్చినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,సిపిఎం మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్,గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్,శాఖ1 కార్యదర్శి ఏదునూరి వెంకటేశం,మాజీ వార్డ్ మెంబర్ పిట్టల వెంకటేశం,గంగనబోయిన పాండు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోల్లెపల్లి కిషన్,నాయకులు మొగిలి పాక సుధాకర్,గంగాధరి వెంకటేశం,బొల్లెపల్లి స్వామి,బొల్లెపల్లి క్రాంతి,గంగాధరి భాను తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో పోలీస్ కిష్టన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్) తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టన్న ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజు జేఏసీ వారిచే ఘనంగా నివాళులు అర్పించి కిష్టన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి గ్రామ ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేసినారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ జేఏసీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు, కవి, గాయకులు, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతు ప్రభుత్వమే అధికారికంగా కిష్టన్న జయంతిని, వర్ధంతిని జరపాలని ప్రతి మండల కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాలలో కిష్టన్న చరిత్ర రాయాలని, ముందు తరాలకు తెలంగాణ అమరవీరుల చరిత్ర తెలియజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు. గణేష్ కళాబృందం వారు పాడిన పాటలు ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పెరిక సంఘం కార్యదర్శి మరియు అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పూదరి రమేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి ముదిరాజ్, కొలిపాక శ్రీనివాస్ ముదిరాజ్, గంధం లక్ష్మణ్ గంధం సుమన్ ,గంధం ప్రశాంత్, రాయనవేని సాగర్ ముదిరాజ్, గంధం బాలస్వామి, ఎలుబాక నరేష్, దూలం సురేష్ గౌడ్ ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కిష్టన్న ముదిరాజ్ కు నివాళులర్పించారు.



## తెలంగాణ మలిదశ ఉద్యమ బిడ్డ అమరుడైన పోలీస్ కిష్టయ్య వర్ధంతి ఘనంగా నివాళులు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ గారి 15వ వర్ధంతిని పురస్కరించుకొని, యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ కిష్టయ్య చిత్ర పటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుక్కదుగు సోమయ్య ముదిరాజ్ మరియు సాదు విజయ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని మొట్టమొదటిగా అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని, ఆయన మరణం స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు.పోలీస్ కిష్టయ్య జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి అశోక్, గద్దె నర్సింహ,పిట్టల బాలరాజు, జంగీర్,ఉడుత భాస్కర్,బీసుకుంట్ల సత్యనారాయణ, కుక్కదుగు పద్మ,బోయిని బాలరాజు పిట్టల రాములు,బొబ్బిలి ఉమా మహేశ్వర్ ,గోరెంకల శివశంకర్,దిడికడి భగత్,,పిట్టల కనకయ్య,ఎనబోయిన సత్యనారాయణ,కస్తూరి పాండు,పులి వెంకటేష్,బీమారి నర్సింహ,కొలుపుల నాగరాజు,మేడబోయిన వెంకటేష్,గీస కొండల్,తుమ్మల పాండు,ఉడుత వెంకటేష్,పెంట యతీష్,పెంటబోయిన నాగరాజు,జిన్నా కృష్ణ,మొలకల సత్యనారాయణ, లింగాల బాలరాజు,దొప్ప వెంకటేష్,పోతరాజుల రవి,నీలం శ్రీనివాస్,కనుక బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## మాదిగల ఉపకులాల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశం

( జనసముద్రం న్యూస్ కరీంనగర్) మాదిగల ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో డిసెంబర్ చివరి లోపు మాదిగ,మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం హుజురాబాద్ లో ఏర్పాటు చేయడం గురించి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది .ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర రాజా నరసింహ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ని ,మరియు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ని ఇతర మాదిగ ఎమ్మెల్యేలను మాదిగ చైర్మన్ లను మాదిగ ప్రజా ప్రతినిధులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని ఆత్మీయ సమ్మేళనను బ్రహ్మాండంగా నిర్వహించి మాదిగల సత్తా చూపాలని సమావేశం తీర్మానించడమైనది. ఈ సమావేశానికి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడిదయాకర్, ఎం ఐ ఎఫ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం ,సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పోచంపల్లి సహదేవ్, ట్రెజరర్ మట్టెడ ప్రకాష్,ఎర్ర రాజు మోర సతీష్, వేల్పుల ప్రభాకర్, మిడిదొడ్డి సుధాకర్ ,అంబాల రవీందర్, అరి ఖిల్లా ఐలయ్య, ఇమ్మడి పవిత్రన్, తిప్పారపు భువనచందర్ ,తదితరులు పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీలు:

జన సముద్రం న్యూస్ భీమారం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు "పునరుత్పాదక ఇంధన వనరులు"అనే అంశంపై భీమారం మండల విద్యాధికారి కే సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో భీమారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థి పి నక్షత్ర మొదటి బహుమతి రెండవ బహుమతి పి పూజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమారం మూడో బహుమతి ఆశ్రమ పాఠశాల విద్యార్థి చరణ్ కుమార్ గెలుపొందినట్టు భీమారంమండల విద్యాధికారి కే సురేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ శ్రీనివాస్ నరేందర్ వినీత సి ఆర్ పి సాగర్ పాల్గొన్నారు



## కార్తీక మాసం అమావాస్య పచ్చలగడ్డ సోమేశ్వరాలయంలో అంగరంగ వైభవంగా పడిపూజ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:కార్తీక మాసం అమావాస్య రోజున శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో చెన్నా మహేష్ గురు స్వామి భువనగిరి గురు స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ శ్రీ పచ్చల కట్ట స్వామి ఆలయంలో సారు ఉపేందర్ విశ్వరూప చిన్న మహేష్, ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు కమిటీ ఆధ్వర్యంలో కన్నె స్వామి తల్లం రాజేష్ అయ్యప్ప పూజా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పురపాలక సంఘం ప్రథమ పౌరుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లు మంజుల, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ కౌన్సిలర్స్ ఈరపాక నరసింహ, చిన్న స్వాతి , నాయకులు డాకూరి ప్రకాష్, గ్యాస్ చిన్న కరిపే మనీష్ ఆలయ కమిటీ సభ్యులు కావ్య స్వాతి సోమ రవీందర్ రెడ్డి నరాల జంగయ్య బచ్చు రాజేందర్ గుప్తా అయ్యప్ప దీక్షా స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణంలోని గంజ్ మార్కెట్ యార్డ్ లో శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 12వ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి పడిపూజ కార్యక్రమంలో స్వామివారి కలశ పూజ, స్వామివారికి పంచామృత అభిషేకాలు మరియు పడి మెట్టు దీపాలు వెలిగించి శ్రీ అయ్యప్ప స్వామి వారికి పడిపూజ అంగరంగ వైభవంగా కనులపండగల నిర్వహించారు.ఇట్టి పూజ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఇట్టి పూజా కార్యక్రమానికి సుమారు 2300 అయ్యప్ప స్వాములు, భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంషెట్టి వెంకటేష్, వైస్ చైర్మన్ మాయ దశరథ, కౌన్సిలర్ చెన్న స్వాతి – మహేష్, తంగాలపల్లి శ్రీవాణి – రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "సంధ్య" కు ఉత్తమ "సేవా " అవార్డు

## బాధితులకు సంపూర్ణ సేవలు అందిస్తూన్నందుకు గుర్తింపు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 01, విధినిర్వహణలో అంకిత భావం, రోగుల పట్ల సహృదయం, ఎదుటి వారికీ సహాయం చేయాలి అనే దృఢ సంకల్పంఅందుకే ఈ రోజు ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ తరపున ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో మధిర గవర్నమెంట్ హాస్పిటల్ లో పి పి యూనిట్ లో సంపూర్ణ వైద్య సేవలు అందిస్తూన్న సీనియర్ ఎ యెన్ ఎమ్ పంతంగి సంధ్యకు ఆదివారం ఉదయం ఖమ్మం జిల్లా ప్రధాన ఎస్ ఆర్ బి జీ ఎన్ ఆర్ కళాశాలలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీ ముగింపు సభ కార్యక్రమంలో స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారిణి డాక్టర్ బాణోత్ కళా వతి భాయ్ చేతులు మీదుగా జిల్లా ఎయిడ్స్ లెప్రసి ప్రోగ్రామ్ అదికారి డాక్టర్ రామారావు మాజీ జెడి డాక్టర్ జయ కుమార్ ఇతర వైద్య అధికారులు వివిధ హెూదా ల్లో వున్న వారి సమక్షంలో సంధ్యకు అవార్డు అందజేసినారు.






గత 28సంవత్సరాల నుండి పీహెచ్ సి బనిగండ్లపాడు, పీహెచ్ సి మాటూరుపేట పీహెచ్ సి దెందుకూరులో పనిచేసి ప్రజలు, ప్రజాప్రతినిధులతో మండల అధికారులతో భేష్ అనిపిస్తూ ఒక వైపు వృత్తిధర్మం పాటిస్తూ మరో వైపు గతంలో జిల్లా ఎయిడ్స్ రిసోర్స్ గ్రూప్ పర్సన్ వైద్యశాఖ తరపున తర్ఫీదు పొంది తన భర్త చేసే ఆశ బాధితులసేవలో తన వంతుగా పాలు పంచుకుంటూ, గతంలో కోవిడ్ వారియర్ గా మంచి గుర్తింపు పొంది మధిర సేవా సమితి లో ఉత్తమ ఎఎన్ఎమ్ గా అవార్డు పొందినారు.ఇలా అనేక ఆరోగ్య సేవలు సామాజిక సేవలు చేస్తూన్న సంధ్యకు ఈరోజు అవార్డు రావటం పట్ల మధిర ప్రాంత ప్రముఖులు అనేకులు సంధ్యకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా అసిస్టెంట్ మాస్ మీడియా అధికారి సాంబ శివారెడ్డి పాల్గొన్నారు

# ప్రకృతి, ప్రజలు ఉన్నంత కాలం మార్క్సిజం ఉంటుంది

## - సిపిఎం రాజకీయ విద్యా విభాగం జిల్లా బాధ్యులు పల్లా కొండలరావు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 1:

మార్క్సిజం శాశ్వతంగా నిలిచి ఉండే శాస్త్రీయ సిద్ధాంతమని సిపిఎం రాజకీయ విద్యా విభాగం జిల్లా బాధ్యులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో మార్క్సిజం విశిష్టత - అధ్యయనం ప్రాధాన్యత అనే అంశంపై క్లాస్ ను పల్లా కొండలరావు బోధించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రజలు, ప్రకృతి ఉన్నంత కాలం మార్క్సిజం ఉంటుందని తెలిపారు. మార్క్సిజం పిడివాదం కాదని ప్రజలందరి మేలుకోరే, అంతరాలు, ఆధిపత్యాలు లేని మహోన్నత మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించేందుకు ఆచరణను రూపొందించిన శాస్త్రీయ సిద్ధాంతమని చెప్పారు. ప్రజలందరికీ ప్రకృతి వనరులను సమానంగా అందించగలిగే, దోపిడీ లేని, పర్యావరణ పరిరక్షణ కలిగించే మానవ సమాజం కలకాదని, ఆచరణలో సాధ్యమని మార్క్సిజం బోధిస్తుందన్నారు.



కేవలం బోధనకే పరిమితం కాకుండా ఆచరణకు మార్గంచూపేదిక్సూచిలామార్క్సిజంపనిచేస్తుందన్నారు .మార్క్సిజం ను ఇష్టపూర్తిగా అధ్యయనం చెయ్యడం, ప్రజల భాషలో బోధించగలిగే శక్తిని ఇవ్వడం స్టడీ సర్కిల్ ద్వారా సాధ్యమవుతుందన్నారు. మనిషిలో మేధావిని, సృజనాత్మకతను వెలికితీసి వాటిని ఉన్నత మానవీయవిలువలనుపెంపొందించేలాపరిపూర్ణమైన మనిషినిఆవిష్కరించేశక్తిమార్క్సిజానికే ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మద్రి తిరుపతిరావు, బంధం శ్రీనివాసరావు, మాజీ ఎంపిపిలు తుళ్ళూరు రమేష్, చిట్టిమోదు నాగేశ్వరరావు, గుగులోతు నరేష్, మహిళా సంఘం నేత జొన్నలగడ్డ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా పల్లె దవఖాన



వెల్దండ,డిసెంబర్,02(జనసముద్రం న్యూస్) మండలంపరిధిలోచేర్కూర్ మాజీ ఉపసర్పంచ్ పి.నర్సింహా ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపయోగంగా ఉన్నపల్లెదవఖానతెలంగాణప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె దవఖాన ప్రజలకు మేలు జరుగుతుంది అనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతీలకు ఈ దవాఖానాలను ఇవ్వడం జరిగింది

కానీ చేర్కూర్ లోని పల్లె దవఖాన పనులు పూర్తి కాకముందే తుతూ మంత్రంగా అసంపూర్తిగా పనులు చేసి ఆసుపత్రిని ప్రారంభించారు కానీ ఎలాంటి వసతులు లేకపోవడంతో ఆసుపత్రి నిరుపయోగంగా ఉంది గొర్రెలు మేకలు ఆవాసంగా మారింది ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ వార్డు సభ్యులు సత్యమాచారి లాలయ్య కేశ మౌని రామచంద్రయ్య గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అప్పన్నపేట ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో డాక్టర్ ను నియమించాలని స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ చేసిన విజ్ఞప్తి దరఖాస్తు పై స్పందించిన డాక్టర్ బి. ప్రమీలా దేవి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆయుష్ వరంగల్ వెంటనే డాక్టర్ ను నియమించాలని డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ సికింద్రాబాద్ కు లేఖ

జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 1
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో గల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల , ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆయుష్) లో ఉన్న డాక్టర్ (మెడికల్ ఆఫీసర్) డిప్యూటేషన్ పై వెళ్లిపోయి సుమారుగా 30 - 40 రోజులు అవుతుందని మళ్లీ కొత్త డాక్టర్ ను సంబంధిత శాఖ రాష్ట్ర, రీజనల్ అధికారులు నియమించలేదని డాక్టర్ డిప్యూటేషన్ పై వెళ్ళిపోయినప్పటి నుండి ఓ.పి సేవలు నిలిచిపోయాయి. డాక్టర్ లేకపోవడం వలన అప్పన్నపేట గ్రామ ప్రజలు , సమీప గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల అప్పన్నపేట లో డాక్టర్ ను వెంటనే నియమించాలని పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ.చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 8 నవంబర్ 2024 శుక్రవారం రోజున రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వరంగల్ కార్యాలయానికి రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞప్తి దరఖాస్తు చేశారు. అట్టి దరఖాస్తు పై 16 రోజులకు స్పందించిన డాక్టర్. బి. ప్రమీలా దేవి, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వరంగల్ వారు పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామ ప్రజలకు , సమీప గ్రామ ప్రజలకు ఆయుర్వేద వైద్యాధికారి సేవలు ఎంతో కీలకమని బొబ్బిలి సత్యనారాయణ ఉద్ఘాటించారని వైద్య అధికారి లేకపోవడం స్థానిక జనాభాకు ముఖ్యంగా వారి ఆరోగ్య అవసరాలకు సంబంధించి గణనీయమైన ఇబ్బందులను కలిగిస్తుందని వెంటనే పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద దావకానలో వైద్యుడిని నియమించాలని బొబ్బిలి సత్యనారాయణ కోరారని డాక్టర్ బి.ప్రమీలా దేవి, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ వారు డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ సికింద్రాబాద్ కు లేఖ ద్వారా తెలుపుతూ పెద్దపల్లి జిల్లా అప్పన పేట గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద దావఖానాలో తక్షణమే మెడికల్ ఆఫీసర్ అవసరమని డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణసికింద్రాబాద్కులేఖసంఖ్య.3748/E/2024 తేదీ: 27/11/2024 బదిలీ చేశారని అట్టి లేఖను సమాచారం కొరకు లేఖ ప్రతిని 1. బొబ్బిలి సత్యనారాయణ కు 2. మెడికల్ ఆఫీసర్ ప్రభుత్వ ఆయుర్వేద దవాఖాన అప్పన పేట పెద్దపల్లి జిల్లా 3. జిల్లా కలెక్టర్ పెద్దపల్లి కి సమాచారం లేఖ ను పంపించారు. ఇక డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, తెలంగాణ సికింద్రాబాద్ వారు ఓపి సేవలను ఇబ్బందులను గుర్తించి ఎన్ని రోజులకు ప్రభుత్వ ఆయుర్వేద దావకాన అప్పన పేట గ్రామానికి మెడికల్ ఆఫీసర్ ను పంపిస్తారో అని ప్రజలు చూస్తున్నారు.

# మాల సింహ గర్జనకు బయలుదేరిన నాయకులు

డిసెంబర్,02(జనసముద్రం న్యూస్)

డిసెంబర్ 1నాడు హైద్రాబాద్ సికింద్రా బాద్ పెరేడ్ గ్రౌండ్లో..ఎస్సివర్గీకరణకువ్యతిరేకంగా నిర్వహించే మాలల సింహ గర్జన కు ఆమనగల్ మండల్ చెన్నకేశవస్వామి దేవస్థానం నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహాలను. పూలమాలవేసి నివాళులు అర్పించి మాల మహానాడు నాయకులు కాలే.మల్లయ్య. జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదనంతరం బయలు దేరారు



ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు .కాలే మల్లయ్య. లండ చంద్రయ్య. గోరేటి నరసింహ.గోరటి దేవేందర్.రమేష్.జగన్. రాజు.చెన్నకేశవులు.వెంకటేష్. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు

# రైతులకు పూర్తి స్థాయిలో ఋణ మాఫీ చేసి రైతు పండుగలు చేయాలి.

## బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్..



వెల్దండ,డిసెంబర్,02(జనసముద్రం న్యూస్)

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు ఏ మాత్రం సంతోషంగా లేరని అలాంటప్పుడు రైతు పండుగలు ఎందుకు జరుపుకుంటున్నారో చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్, మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులను మోసగించినందుకే రైతు పండుగలు చేసుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.. రైతుకు ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతుబంధు ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు.. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పేర్లు చెప్పి రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని ఆరోపించారు.. 6 గ్యారంటీ ల పేరుతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రజలను పూర్తిగా మోసగించిందని ఆరోపించారు.. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్లు రైతులు ఎంతో సంతోషాలతో ఉన్నారని గుర్తు చేశారు.. కాంగ్రెస్ ఏడాది పాలనలో రైతులు విస్తుపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్, బీఆర్ఎస్ మండల నాయకులు ఈడుదులపల్లి శ్రీను, ప్రసాద్, రామచంద్రయ్య గౌడ్, శ్రీను, రామచందర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుంది

## పేదలకు న్యాయం జరిగేదాకా బిజెపి పోరాటం ఆగదు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాక్షస పాలన కొనసాగుతుందని, పేద ప్రజలకు న్యాయం చేసే ఏ ఒక్క పని కూడా చేయకుండా గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అమలు చేయకుండా, రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ని గద్దె దించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బైక్ ర్యాలీ మరియు బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా మూడో తారీకు ఉదయం వీణవంక మండలం మామిడాలపెల్లి గ్రామం నుండి జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి, మాచినపల్లి, కోరపెల్లి, బిజిగిరిషరీఫ్, నాగంపేట నుండి ఇల్లంతకుంట మండలం ప్రవేశిస్తుందని ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ కార్యకర్త ఈ బైక్ ర్యాలీలో పాల్గొవాలని బిజెపి నాయకులు కోరారు.



ఈ కార్యక్రమంలో సభ్యత జమ్మికుంట మండల ఇంచార్జ్ ఆకుల రాజేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గాజుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# హనుమాన్ దేవాలయానికి టైల్స్ అందజేత



డిసెంబర్,02(జనసముద్రం న్యూస్)

అమనగల్ పట్టణంలోని అంతరింతుర కొండ ప్రసన్న ఆంజనేయ దేవాలయంలోని గణపతి దేవాలయనికి మరియు. శివాలయం లో టైల్స్ వేయాడానికి 26.000/-వేలరూపాయలతో ఉప్పుల అనూష.ఆనంద్ యాదవ్. దంపతులు జంగారెడ్డిపల్లి వాస్తవ్యులు వేయించడం జరిగింది. అనూషఆనంద్ .యాదవ్ దంపతులను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉప్పుల రాములు, చెరుకు వెంకటయ్య, పరమేష్ గౌడ్, ఆంజనేయులు ,రవీందర్,కవాటి కొండల్. రామచంద్రి, కృష్ణ, నరసింహ, తిరుపతి, కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# జన్నారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కృష్ణన్న వర్ధంతి



ఖానాపూర్ నియోజకవర్గం, డిసెంబర్ 01, (జనసముద్రం న్యూస్) జన్నారం :- మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు కీర్తిశేషులు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, గ్రామ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఖానాపూర్ నియోజకవర్గం, మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు పోలీస్ క్రిష్టన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధన మళ్లీ ఉద్యమ తొలి అమరుడు కృష్ణన్న ముదిరాజ్ గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుండి నూతన రాష్ట్రంగా తెలంగాణను ప్రకటించాలని పోలీస్ కృష్ణన్న తుపాకితో కాల్చుకొని, వీర మరణం పొంది తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడయ్యాడని పోలీస్ కృష్ణన్న చిత్రపటం ముందు ముదిరాజ్ సంఘం, సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ అనుబంధ సంఘాలు, యువత, మహిళా, ఉద్యోగులు, విద్యార్థి, మత్స్య సహకార సంఘాలు గ్రామ గ్రామాన ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా కోరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజుకు ఘనంగా నివాళు అర్పించామని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఉద్యమ సంఘాల నాయకులు, జన్నారం మండల ముదిరాజ్ బంధువులు, తదితరులు పాల్గొన్నారు

# యువజన విభాగం ఆధ్వర్యంలో కెసిఆర్ మూవీ ఉచిత ప్రదర్శన




యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.01, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:- తెలంగాణ ఉద్యమ ఆ నవాలు లేకుండా చేస్తానన్న కొందరు వ్యక్తులకు గుణపాఠంగా ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ప్రథమ పాత్ర కెసిఆర్ ఉద్యమ సమయంలో కెసిఆర్ సచ్చుడో,తెలంగాణ తెచ్చుడు అన్న భావనతోటి కెసిఆర్ వీరాభిమాని హీరో రాకింగ్ రాకేష్ - కేశవ చంద్ర రామవత్ (కెసిఆర్ ) మూవీ ఆదివారం రోజున భువనగిరి మండల యువజన విభాగం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో వసుంధర థియేటర్లో ఫస్ట్ షో ఉచితంగా ప్రదర్శించడం జరిగింది.భువనగిరి యువజన విభాగం మండల అధ్యక్షులు ములే నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ భువనగిరి మండలం పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు మరియు బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పోల ప్రవీణ్ కుమార్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు,రచ్చ మల్ల సందీప్,మధుసూదన్ రెడ్డి,జనగాం మహేష్, శ్యామలచందు,సందీప్నేత,ఇటుకలభాను,ఓరుగంటిరమేష్,బిక్షపతి,జనగాంశ్రీను,గోపి, మలేష్,రాజశేఖర్,శివ,అమీర్,శివ,బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో మీడియా సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యం.డి.షానూర్ బాబా హాజరై మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని,జర్నలిస్టులకు నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,వృత్తిపరంగా అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని,జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని,జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని,జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 15వేలు అందించాలని కోరారు.తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు రషీద్,సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# పోలీస్ కృష్ణయ్య జయంతి ,వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి......!

## రామంతపూర్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనసముద్రం దినపత్రిక, డిసెంబర్ 1 ఉప్పల్ ప్రతినిధి :- మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని రామంతపూర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సమితి సంఘ ఆధ్వర్యంలో, బుర్ర మహేందర్ ముదిరాజ్ పర్యవేక్షణలో ,కృష్ణయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం చేస్తున్న ఉద్యమాన్ని చూసి చలించిపోయి తనంతట తానే కాల్చుకొని తొలి అమరుడు అయ్యాడని, అలాంటి మా ముదిరాజ్ ముద్దుబిడ్డ జయంతి, వర్ధంతిలనుప్రభుత్వంఅధికారికంగా నిర్వహించాలని ,అప్పుడే తన ఆత్మ శాంతి చేకూరుతుందని, ప్రతి మండల కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయాలని,





పాఠ్యపుస్తకాలలో కృష్ణయ్య చరిత్ర రాయాలని, ముందు తరాలకు తెలంగాణ అమరవీరుల చరిత్ర తెలియజేయాలని ,ట్యాంక్ బండ్ పైన పోలీస్ కృష్ణయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు బి టి మల్లయ్య, మున్నూరు సంఘం అధ్యక్షుడు జగదీష్, సిపిఎం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రజక సంఘం అధ్యక్షులు బి దానయ్య, జిత్తు, పి శంకరయ్య, మల్లేష్ యాదవ్, నరసింహ, లక్ష్మణ్, సురేష్, మోహన్, రాజేష్, జి శంకరయ్య, చందు ముదిరాజ్, విజయ ముదిరాజ్ , ముదిరాజ్సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 20 రూపాయల కోసం ప్రయాణికురాలి బ్యాగును తాకట్టు పెట్టుకున్న ఆర్టీసీ కండక్టర్

జనసముద్రం న్యూస్ సదాశివ నగర్ డిసెంబర్ 1 కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలో చోటు చేసుకుంది 20 రూపాయల కోసమని బస్సును దాదాపు అరగంటసేపు ఆపి ప్రయాణికురాలి దగ్గర నుండి తన హ్యాండ్ బ్యాగ్ ను గుంజుకొని 20 రూపాయలకు బదులుగా తాకట్టు పెట్టుకుంది మహిళా కండక్టర. బస్సులో అంత మంది మహిళలు. ప్రయాణికులు ఉన్న ఏ ఒక్కరు కూడా ముందుకు రాకుండా. 20 రూపాయలు కూడా ఇవ్వలేని దుర్భర సితి నెలకొన్న వైనం అరగంట పాటు జూదం చూస్తున్న ప్రయాణికులు తోటి మహిళలు వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద కామారెడ్డి నుండి బాన్సువాడ వైపు వెళ్లే బస్సులో ఒక మహిళ ప్రయాణం చేస్తుంది అయితే ఆ మహిళ ఆధార్ కార్డు మరిచిపోయిందో లేదో పోయిందో ఆ సంగతి మహిళా ప్రయాణికురాలికి తెలియదు ఇంతలోనే సదాశివ నగర్ బస్సు స్టాప్ వచ్చింది. కండక్టర్ మరొక్కసారి టికెట్ టికెట్ అని అందరిని పలకరించగాతనుఆధార్ కార్డు కనిపించకపోవడంతో ఆధార్ కార్డు కనిపించలేదంటూ అనడంతో కండక్టర్ 20 రూపాయల టికెట్ కొట్టింది డబ్బులు ఇవ్వమని అడగగా తన దగ్గర డబ్బులు లేవని చెప్పింది



ఇప్పటివరకు ఆధార్ కార్డు తన దగ్గరే ఉందని అటు ఇటు వెతకగా ఆధార్ కార్డు కనిపించకపోవడంతో ప్రయాణిస్తున్న మహిళ నివ్వరం పోయింది. ఇలా కండక్టర్ 20 రూపాయలు ఇవ్వమని అడుగుతే డబ్బులు లేకపోవడంతో తాకట్టుగా ప్రయాణికురాలు బ్యాగును తన వద్ద ఉంచుకుంది సుధా శివనగర్ గ్రామంలో తన చుట్టాల దగ్గర నుండి 20 రూపాయలు తీసుకుని వచ్చి బ్యాగు ను తీసుకెళ్లాలని చెప్పడంతో దాదాపు అరగంట సేపు అక్కడనే బస్సును ఆపారు ఇదిలా జరుగుతుంది ఉండగా మహిళా కన్నీరు పెట్టుకుంటూ నంది విగ్రహం నుండి సదాశివ నగర్ ఊర్లో తన బంధువుల వద్ద 20 రూపాయల కోసం వెళ్తానని గ్రామంలో అక్కడ ఉన్న మాజీ ఉపసర్పంచ్ వంకాయల రవికుమార్ కి ప్రయాణికురాలు జరిగింది మొత్తం చెప్పింది. 20 రూపాయలు వంకాయల రవికుమార్. ఇచ్చి ప్రయాణికురాలు బ్యాగు ఇవ్వాల్సిందిగా కండక్టర్ ను కోరారు. 20 రూపాయలు బదులుగా తాకట్టు పెట్టుకున్న బ్యాగును టికెట్ కొట్టి 20 రూపాయలు తీసుకొని బ్యాగులు ఇచ్చింది. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ వంకాయల రవికుమార్ మాట్లాడుతూ మహిళలు ఆధార్ కార్డు మర్చిపోయి రాకుండా ఉండాలని. ఇలా ఇబ్బంది పడద్దని అన్నారు. సాటి మైళ్లను ఇంతగా వేధించడం సబబు కాదని అన్నారు చెకింగ్ జరుగుతే తమ పరిస్థితి ఏంటని కండక్టర్ తమ ఉద్యోగాలు పోతాయని చెప్పుకొచ్చారు బాన్సువాడ డిపోకు చెందిన కండక్టర్ ప్రయాణికురాలను ఇలా చేయడం సరికాదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆధార్ కార్డు చూసి టికెట్ కొట్టాలి కానీ. ఆధార్ కార్డు చూడకుండానే ఆర్టీసీ కండక్టర్ టికెట్ కొట్టడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆధార్ కార్డు లేకపోతే అక్కడే దించేయాలి కానీ ఒకటి రెండు కిలోమీటర్ల దూరంలో దించేయడం పట్ల ప్రజలు కండక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# “రాజ్యాంగ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని సాధిద్దాం”

## బర్రె జహంగీర్, మున్సిపల్ మాజీ చైర్మన్

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి : భారత రాజ్యాంగ స్ఫూర్తితో అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం సాదిద్దామని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు.

ఈరోజు స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దభారత రాజ్యాంగ పుస్తకాల ప్రదర్శన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత అణగారిన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో హక్కులు, అవకాశాలుదక్కుతున్నాయనిఇందుకోసంబాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. బానిస వ్యవస్థ నుండి విముక్తి చేసి విద్యా, ఉద్యోగ, రాజకీయ, రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తే పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికి కూడా అంతరాలు





ఉన్నాయని ఇకనైనా సామాజిక న్యాయం దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేసారు.

ఈకార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగరం శంకర్, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధి బానోతు భాస్కర్ నాయక్, గ్యాస్ చిన్న,నీలం నర్సింహ లు తదితరులు పాల్గొన్నారు...

# హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో రాష్ట్రస్థాయి హాకీ క్రీడోత్సవాలు

## ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్) హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగిన 68వ రాష్ట్రస్థాయి హాకీ క్రీడోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ముఖ్యమైన సందేశం ఇచ్చారు.

**క్రీడలు అంటే నాకు ప్రాణం**

క్రీడాకారులు తనకు గుండెకాయ అని పేర్కొన్న కౌశిక్ రెడ్డి , రాష్ట్రంలో క్రీడా అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని గుర్తుచేశారు. “క్రీడాకారుల కోసం మినీ స్టేడియం నిర్మాణానికి 10 కోట్ల రూపాయలను తీసుకువచ్చాను. అప్పట్లో టెండర్ పూర్తి చేసి, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పనులను అడ్డుకుంది. క్రీడాకారుల కలలను అడ్డుకునే ఆ చర్యలను సహించం,” అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదవాడి జోలికి వస్తే ఊరుకోను**

తనమీద కోపం ఉంటే జైలులో పెట్టాలని, కానీ పేదవాడి జోలికి వస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను





కూలగొట్టే పనులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు, కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి ఆయన చెప్పారు.

**అభివృద్ధిని అడ్డుకుంటున్న కొంతమంది జోకర్లు**


గ్రౌండ్ అభివృద్ధికి తీసుకొచ్చిన 10 కోట్లను మెం తీసుకొచ్చాము ఒక జోకర్ 10 లక్షలు తీసుకొచ్చి గొప్పలు చెప్పుకునే పరిస్థితి వారు హుజురాబాద్ ప్రజల ముందు నిజాలు చెప్పాలని కౌశిక్ రెడ్డి గారు డిమాండ్ చేశారు. “బీఆర్ఎస్ హయాంలో మినీ స్టేడియం కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశాం. ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకోవడం నిండా ప్రజల కలలను దెబ్బతీసే చర్యలుగా మారింది,” అని ఆయన మండిపడ్డారు.

**క్రీడాకారులకు ఆశయ సందేశం**

“ఈ మట్టి మైదానంలో నేను చిన్ననాటినుంచే ఆటలు ఆడాను. మీలో ప్రతి క్రీడాకారుడు ఎదగాలని, దేశానికిగౌరవంతీసుకురావాలని కోరుకుంటున్నాను. హాకీ జాతీయ క్రీడగా నిలిచిపోవాలి, ఒలింపిక్స్‌లో మెడల్ సాధించే స్థాయికి మన క్రీడాకారులు ఎదగాలి,” అని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాజి SC కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు ,హాకీ కోచ్‌లు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ శివశంకర మహమ్మాయి దేవాలయంలో కుంకుమ అర్చన,అన్న ప్రసాద వితరణ





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం దినపత్రిక డిసెంబర్ 01, ఉప్పల్ ప్రతినిధి:- ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ శివశంకర మహమ్మాయి దేవాలయంలో కార్తీక మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహమ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ మరియు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,గొంగులురి శ్రీనివాస్ శర్మ, శమిర్ పేట ధర్మ రెడ్డి, హనుమంతు రెడ్డి,మంకాల్ లక్ష్మణ్,ఎసురి యాదగిరి, పాలకుర్త నాట్ రాజ్,దిలీప్, బజార్ జగన్నాథ్ గౌడ్,దేవేందర్ రెడ్డి,పిల్లి నాగరాజు,పిట్టెల రాం చందర్,శ్రీనివాస్‌రావు,రాజేందర్‌గౌడ్,సంతోష్,సాయి,శివ ,ఉపేందర్, మరియు బింగి దశరథ్ గౌడ్,శ్రీకాంత్ చారి,నర్సింగ్‌రావు,మల్లేశ్,ముదిగొండరవి,జంగయ్య,అనిల్ రెడ్డి, చిరంజీవి,సింగారం కార్తిక్, తురాయి దాస్,మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్‌కుమార్,వెంకటేశ్,భవానిశంకర్,సాయిరాం ,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి: అంబటి లక్ష్మణ్




జన్నారం రిపోర్టరు జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1 దేశంలోని కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని సిఐటియు జన్నారం మండల అధ్యక్షుడు అంబర్ లక్ష్మణ్ కోరారు. ఆదివారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. కనీస వేతనాలు ఇతర సౌకర్యాల కోసం కార్మికులు ఉద్యమించే కార్మిక చట్టాలను సాధించుకున్నారన్నారు. వాటిని కాపాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు.

# కొర్రెముల ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల 5వ వారం సమావేశం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.01) జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధిలోని కోర్రెముల ఏకశిలా ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదవ వారం ప్లాట్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన ఈ కార్యక్రమం ఆదివారం రోజు ఏకశిలా నగర్ కొర్రెములలో రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 739 ఉండి 749 వరకు 140 ఎకరాల భూమిలో 1985లో వెంచర్ చేశారని తెలిపారు. 2006లో బిల్డర్ వెంకటేష్ తప్పుడు పత్రాలు సృష్టించి పాస్ పుస్తకాలు పొందారని ఆరోపించారు. ఇప్పటివరకు ఏకశిలా నగర్ బ్రాంచ్ అసోసియేషన్ సభ్యులు అంతా ఏకంగా మూకుమ్మడిగా ఉంటూ ప్లాట్ ఓనర్ అసోసియేషన్ వాళు కోర్టులో కేసు గెలిచినామని,మా యొక్క ప్లాట్ లలో మేము ఇల్లు కట్టుకొనుటకు పర్మిషన్లు కూడా తీసుకొని ఇల్లు నిర్మించుకుంటామని మాకు సహకరిస్తున్న వారందరికీధన్యవాదాలు అని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఏకశిలా అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు,కార్యవర్గసభ్యులుశివారెడ్డి,ముత్తారెడ్డి,శ్రీనివాసచారి,శ్రీనివాస్,ముద్దారెడ్డి,సుభాష్‌చంద్రబోస్,సోములానాయక్,మాటూరురవి,వెంకటేష్‌నాయక్,సత్యనారాయణ,గోవర్ధన్‌రావు,ఈశ్వర్,వెంకటేష్‌నాయుడు,ముత్తారెడ్డి, సోమ్లా నాయక్,ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఇన్ స్పైర్ లో గాదరుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థుల హవా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 1 మానుకోట జిల్లా కేంద్రంలో మోడల్ స్కూల్ లో జరిగిన జిల్లాస్థాయి ఇన్ స్పైర్ గాదేరుక్మ రెడ్డి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థులకు “రవాణా సరఫరా “విభాగంలో 9వ తరగతి విద్యార్థి గరిమెళ్ళ ఆదర్శకు మొదటి బహుమతి మరియు “సహజ సిద్ధ” వ్యవసాయం విభాగంలో 9వ తరగతి విద్యార్థులు ప్రణతి మరియు వీణలకు ద్వితీయ బహుమతి సాధించారు వీరిని ప్రోత్సహించిన గైడ్ టీచర్లు హరి ప్రసాద్ గుడిబోయిన గౌతం లను జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సాంకేతిక రవాణా వ్యవసాయ వైద్య అనేక రంగాలలో నైపుణ్యతను పెంపొందించుటకు విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహించడం వాటిపై అవగాహన కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా ఈ విజయాన్ని సాధించామన్నారు మొదటి



మరియు ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులను సహకరించినఉపాధ్యాయులువిద్యార్థులతల్లిదండ్రులనుపాఠశాల యాజమాన్యం అభినందించారు

ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనం ముందు ఆదివారం చొప్పదండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ తొలి అమరుడైన పుట్టకొక్కుల అలియాస్ (పోలీస్) కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ఉపాధ్యక్షులు నూనె శేఖర్, ప్రధాన కార్యదర్శి పిట్టల సంపత్, కుల పెద్దలు గణవేని లచ్చయ్య, సుంచు శ్రీను, ఉత్తర్ల శ్రీను, కీర్తి కనకయ్య, పిట్టల ఎల్లయ్య, సుంచు కొమురయ్య, పిట్టల తిరుపతి, పిట్టల శంకరయ్య పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram